# Bilateral meeting of External Affairs Minister with Winston Peters, Deputy Prime Minister and Foreign Minister of New Zealand

February 26, 2020

# న్యూజీలాండ్ ఉప ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాల మంత్రి విన్స్టన్ పీటర్స్‌తో విదేశాంగ శాఖ మంత్రి ద్వైపాక్షిక సమావేశం

ఫిబ్రవరి 26, 2020

న్యూజీలాండ్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ శాఖ మంత్రి మాన్యశ్రీ విన్స్టన్ పీటర్స్, వాణిజ్య మంత్రి శ్రీ డేవిడ్ పార్కర్, ఆ దేశ వాణిజ్య ప్రతినిధుల బృందం భారత్‌లో ఫిబ్రవరి 25-28, 2020లో పర్యటిస్తోంది.

విదేశీ వ్యవహరాల శాఖ మంత్రి డా.ఎస్.జయశంకర్‌తో ఉపప్రధాని, విదేశాంగ మంత్రి ఫిబ్రవరి 26, 2020న సమావేశమయ్యారు. ఈ భేటీలో ద్వైపాక్షి సంబంధాలను సమీక్షించడమే కాదు రెండు దేశాల ప్రజల మధ్య సంబంధాలు, రాజకీయ, ఆర్థిక, రక్షణ, భద్రతను పెంచుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

హైదరాబాద్ హౌస్‌లో భోజనానంతరం కూడా సమావేశం కొనసాగింది. ఇందులో వాణిజ్య మంత్రి డేవిడ్ పార్కర్ కూడా పాల్గొన్నారు. అంతకు ముందు ఆయన ఫిబ్రవరి 26, 2020న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్‌తో భేటీ అయ్యారు. శ్రీ పార్కర్ ఫిబ్రవరి 26, 2020న ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్‌తోనూ సమావేశయ్యారు.

ఉప ప్రధాని పీటర్స్ ఫిబ్రవరి 27, 2020న పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ మంత్రి శ్రీ ప్రకాశ్ జావ్డేకర్‌తో సమావేశమవుతారు. న్యూజీలాండ్ ప్రతినిధి బృందం ముంబయి సందర్శించి అక్కడి భారతీయ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమవుతారు.

న్యూజిలాండ్ పారిశ్రామిక రంగం భారత వ్యూహం 2011 కొనసాగింపులో భాగంగా రూపొందించిన “ఇండియా 2025 - సంబంధాల్లో పెట్టుబడులు” అనే కొత్త వ్యూహాత్మక పత్రాన్ని భారత పర్యటనకు ముందు న్యూజిలాండ్ ఉపప్రధాని విడుదల చేశారు. పరస్పర లక్ష్యమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడమన్నదానికి ఈ పత్రం ప్రతిబింబంగా నిలుస్తుందని విదేశాంగ మంత్రి అభిప్రాయపడ్డారు. ఇండియా-పసిఫిక్ ఓషన్స్ ఇనిషియేటివ్ (ఐపీఓఐ), సౌరశక్తి, వాతావరణ చర్యల్లో సహకారం ప్రోత్సహించేందుకు ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌లో చేయూత ఇచ్చినందుకు న్యూజిలాండ్‌కు భారత్ ధన్యవాదాలు తెలిపింది.

ఇండో పసిఫిక్ ప్రాంతంలో సంబంధిత విధానాలపై ఇరుపక్షాలు తమ అభిప్రాయాలు ఇచ్చిపుచ్చుకున్నాయి. అంతే కాదు తూర్పు ఆసియా శిఖరాగ్ర సదస్సు, సంబంధిత ఇతర వేదికలపై కలిసి పనిచేసేందుకు అంగీకరించాయి. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరత కోసం యూఎన్‌సీఎల్ఓఎస్ సహా అంతర్జాతీయ చట్టాలను గౌరవించాల్సిన ప్రాముఖ్యతను రెండు పక్షాలు నొక్కిచెప్పాయి. స్థిరమైన అంతర్జాతీయ వాణిజ్య వాతావరణం అవసరమని అంగీకరించి డబ్ల్యూటీఓలో నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని నిర్ణయించాయి. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత శాశ్వత సభ్యత్వానికి న్యూజిలాండ్ మద్దతు తెలియజేసింది.

న్యూజిలాండ్‌లో పెరుగుతున్న ప్రవాస భారతీయులు, విద్యార్థులతో రెండు దేశాల మధ్య బలమైన బంధం ఏర్పడుతోంది. ఇది రెండు దేశాల మధ్య సానుకూల సన్నిహిత భాగస్వామ్యానికి దోహదపడుతోంది.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 26, 2020**

DISCLAIMER : This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.